క్లుప్తంగా

ఆక్రమణల తొలగింపు



కళాశాల భూమిలో ఆక్రమణలను తొలగిస్తున్న పంచాయతీ అధికారులు

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చోటుచేసుకున్న ఆక్రమణలను పంచాయతీ అధికారులు గురువారం తొలిగించారు. కళాశాల భూమిని కొంత మంది కబ్జాదారులు ఆక్రమించి, స్తంభాలు వేసిన విషయం తెలిసిందే. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ టి.నగేష్‌కుమార్ రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించి స్తంభాలు తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్ టొంపల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైల సేవలు భేష్...

- బదిలీ ఎస్సైలకు సన్మానం



ఎస్సైలు దామోదర్, హరిబాబునాయుడులను సత్కరిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ మోహనరావు

విజయనగరం క్రైమ్: ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎస్సైలు ఎంతో కృషి చేశారని ట్రాఫిక్ డీఎస్పీ ఎల్.మోహనరావు అన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలుగా పనిచేసిన ప్రస్తుత గుర్ల, గరివిడి స్టేషన్‌లకు బదిలీపై వెళ్లిన హరిబాబునాయుడు, దామోదర్‌లను గురువారం రాత్రి స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సైలు సమర్థవంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై లోవరాజు, త్రినాథరావు, ఏఎస్సైలు నూకరాజు, నాగాదిత్య, రామకృష్ణ, ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మూడు లాంతర్ల జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం

విజయనగరం: వాసవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు లాంతర్లు జంక్షన్ వద్ద గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మండవిల్లి వెంకటరాజు, రాష్ట్ర జోనల్ అధ్యక్షుడు తవ్వా మోహన్‌రావు మాట్లాడుతూ, వేసవిలో ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రవ్వా వెంకటేశ్వరరావు, తమ్మిన మల్లికార్జునరావు, ఏడుకొండలు, రాంజీ, శాఖా సత్యనారాయణ, బోడా నానాజీ, గుంపిన నారాయణరావు, నరసింహమూర్తి, బండారు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు తీసుకువచ్చిన ఘనత 'మండల్'దే..



బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

విజయనగరం ఫూల్‌బాగ్: బీసీ రిజర్వేషన్లు తీసుకువచ్చిన ఘనత బీపీ మండల్‌కే దక్కుతుందని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ముద్దాడ మధు అన్నారు. బీసీల ఆరాధ్యదైవం, బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమం స్థానిక శ్రీ రాధాకృష్ణ కల్యాణ మంటపంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు అవనాపు లక్ష్మణరావు, రౌతు భాస్కర్‌రెడ్డి, గొంప అప్పలరాజు, సంఘ ప్రధాన కార్యదర్శి నమ్మి ప్రసాద్, ఎం. సతీష్, కె. పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంలో పరిజ్ఞానం తప్పనిసరి



ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు, అతిథులు

విజయనగరం అర్బన్: ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది మాట్లాడే ఆంగ్లంలో పరిజ్ఞానం తప్పనిసరని కెనడా విద్యాసంస్థకు చెందిన హుయిజాంగ్‌యాంగ్, శివకుమార్ అన్నారు. గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహించిన 'గ్రామరథాన్' సదస్సులో ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంగ్లిష్ భాష దేశాల మధ్య దూరాన్ని తగ్గించేసిందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, డీన్ నరేంద్రకుమార్, ఆంగ్ల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరానికి కొత్త అందాలు...

- సుందరంగా బాలాజీ జంక్షన్..
- రూ.10.05 లక్షలతో జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి
- 9 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు
- నేడు మంత్రి బొత్స చేతుల మీదుగా ప్రారంభోత్సవం



బాలాజీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహం

విజయనగరం: నగరం కొత్త అందాలను సొంతం చేసుకుంటోంది. ప్రధాన జంక్షన్‌లను చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. ప్రముఖుల విగ్రహాల ఏర్పాటుతో పాటు విద్యుత్ కాంతుల మధ్య ముఖ్య కూడళ్లు ఆకర్షణీయంగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే నగరంలోని పలు కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దారు. గతానికి భిన్నంగా ఎటు చూసినా కొత్త అందాలతో నగరం శోభాయమానంగా శోభిల్లుతోంది. పండుగ వస్తే గాని అలంకరణ దీపాలు అమర్చలేని పరిస్థితుల నుంచి అనునిత్యం రంగురంగుల విద్యుత్ కాంతులతో మెరిసిపోతూ ప్రజలను మురిపిస్తుంది విజయనగరం. ఈ మధ్యనే స్వాతంత్య్ర స్ఫూర్తిని రగిలించే ఉప్పు సత్యాగ్రహం దండి మార్చ్ విగ్రహాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. ప్రస్తుతం బాలాజీ జంక్షన్‌లో రూ. 13.05 లక్షలతో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం ఆవిష్కరించనున్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, తదితరులు విగ్రహావిష్కరణలో పాల్గొనున్నారు. ఇక్కడ కూడా విగ్రహం చుట్టూ ఫౌంటెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రానున్న రోజుల్లో ఈ జంక్షన్ కూడా మరింత శోభాయమానంగా రూపుదిద్దుకుంటుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే నగరానికి ముఖద్వారమైన ఎత్తు బ్రిడ్జి జంక్షన్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహం చుట్టూ వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలను ఆకర్షించే విధంగా వివిధ రకాల చేపల అక్వేరియం కూడా ఏర్పాటు చేశారు. అలాగే మన విజయనగరం పేరిట జలపాతాన్ని తలపించే విధంగా వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేశారు. పాలకొండ – విజయనగరం రోడ్డుకు స్వాగతం పలికే జంక్షన్ వద్ద మినీ జలపాతాన్ని ఏర్పాటు చేశారు. అలాగే కొత్తపేట జంక్షన్‌లో రాధాకృష్ణుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని తీర్చిదిద్దారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని రింగ్ రోడ్డు రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసి ఆ ప్రాంతమంతా సుందరంగా తీర్చిదిద్దారు. ఫోర్ట్ సిటీ స్కూల్ జంక్షన్ వద్ద ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్థూపాన్ని ఏర్పాటుచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ప్రధాన జంక్షన్ వద్ద ఏదో ఒక రూపాన్ని ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే చారిత్రక కట్టడమైన గంటస్తంభాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. చుట్టూ వాటర్ ఫౌంటెన్‌తో పాటు విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయడంతో యువత సెల్ఫీలు తీసుకుంటూ ప్రతిరోజూ సందడి చేస్తున్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వీయ పర్యవేక్షణలో కార్పొరేషన్ అధికారులు నిధులను వెచ్చించి ప్రధాన జంక్షన్‌లను అభివృద్ధి చేయడంపై నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ స్థలంలో చర్చి నిర్మాణం

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: హైందవ సంఘాల ప్రతినిధులు



వినతిపత్రం అందజేస్తున్న హైందవ సంఘాల ప్రతినిధులు

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధిలోని వేణుగోపాలపురం జంక్షన్‌లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చర్చి నిర్మించారని, వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, హైందవ శక్తి, హిందూ ధర్మరక్షా సమితి, తదితర హైందవ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కేవీ రమణరాజు, ఎంపీడీఓ జి.గిరిబాలను గురువారం కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా చర్చి నిర్మించడం తగదన్నారు. అలాగే వేళాపాలా లేకుండా వేస్తున్న మైక్‌సెట్ వల్ల సమీప ప్రాంతవాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోని పక్షంలో సమస్యను ఉన్నతాధికారులు, న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వినతిపత్రం అందించిన వారిలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూర్లె శ్రీధర్, హైందవ సంఘాల ప్రతినిధులు పి. రామారావు, సత్యనారాయణరాజు, ఉదయ్‌కుమార్, శ్యామ్‌సుందర్ తదితరులున్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

- ఎంపీడీఓ బంగారయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ దాసరి బంగారయ్య

భోగాపురం: మహిళా చట్టాలు, బాల్య వివాహాల నిర్మూలనపై మహిళలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ దాసరి బంగారయ్య పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. బాల్య వివాహాల వల్ల మహిళలు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటారని.. పుట్టిన పిల్లలు రక్తహీనత, వివిధ అనారోగ్య కారణాలతో బాధపడతారని తెలిపారు. మండల, సచివాలయ స్థాయిలో వేసిన కమిటీ సభ్యులందరూ నైతిక బాధ్యత తీసుకుని బాల్య వివాహాలు, లైంగిక వేధింపులపై ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో సీడీపీఓ రాణి, పీహెచ్‌సీ వైద్యాధికారి తిరుపతిస్వామి, డీటీ శ్రీనివాసరావు, ఎంఈఓ రమణమూర్తి, తవిటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్ట్

విజయనగరం క్రైమ్: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గేదెల మన్మథరావు అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తి గురువారం ఉదయం చితక్కొట్టి, అతని వద్ద నుంచి రూ. 3 వేల నగదు తీసుకుని పారిపోయాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. వన్‌టౌన్ సీఐ బి. వెంకటరావు రంగంలోకి దిగి నిందితుడు కర్నూల్ జిల్లాకు చెందిన కె.విజయ్‌కుమార్ అనే వ్యక్తిని స్థానిక పీవీఆర్ ఆస్పత్రి సమీపంలో అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 2,800 నగదు రికవరీ చేశామని సీఐ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



బాబామెట్ట దేవీపార్క్ సమీపంలో రోడ్డును ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న క్షేత్రస్థాయి పర్యటనల్లో భాగంగా స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలో వివిధ డివిజన్‌లలో రూ. 64 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం ప్రారంభించారు. 5వ డివిజన్ పరిధిలోని బాబామెట్ట దేవీపార్క్ ప్రాంతంలో.. 44వ డివిజన్ అయ్యన్నపేట ప్రాంతంలో.. 45వ డివిజన్‌లో.. 49వ డివిజన్ గాజులరేగ ప్రాంతం కొండపల్లివారి తోట, రాళ్లమాలపల్లి ప్రాంతాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జ్ తమ్మా, కార్పొరేటర్ తాళ్లపూడి సంతోషికుమారి మాట్లాడుతూ, నగరంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి వాటిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. నిర్లక్ష్యానికి గురైన నగరాన్ని ఎమ్మెల్యే కోలగట్ల అభివృద్ధిపథంలో నడిపించారని కొనియాడారు. వార్డు పర్యటనలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న ఘనత కోలగట్లకు దక్కుతుందని చెప్పారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతీదేవి, జోనల్ ఇన్‌చార్జ్‌లు కోలగట్ల కృష్ణారావు, దూబే, బొద్దాన అప్పారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు శైలాడ ఈశ్వరమ్మ, గాదం మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు కేవీపీ రాజు, సైలాడ సత్యనారాయణ, తాళ్లపూడి పండు, లెంక మహేష్, తదితరులు పాల్గొన్నారు.

16న రక్తదాన శిబిరం

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో ఈ నెల 16న రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక సాధనా యువజన సంఘ అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో రక్తం నిల్వలు పెంచాలనే ఉద్దేశంతో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక రాజారావు రైస్ మిల్లు వద్ద ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.

ఉపాధ్యాయులకు నియామకపత్రాలు



అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న ఎంఈఓ కృష్ణారావు

నెల్లిమర్ల: మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా నియమితులైన 1998 డీఎస్సీకి చెందిన 18 మంది అభ్యర్థులకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ అంబళ్ల కృష్ణారావు గురువారం నియామక పత్రాలను అందజేశారు. ముందుగా అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు. ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులంతా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.

భూసారం తెలుసుకునేందుకే పరీక్షలు

- వ్యవసాయశాఖ ఏడీఏ నాగభూషణం



భూసార పరీక్షలకు మట్టి సేకరణపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

డెంకాడ: భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా నేలసారం తెలుసుకోవచ్చని వ్యవసాయశాఖ విజయనగరం ఏడీఏ నాగభూషణం అన్నారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఏఈఓలు, ఎంపీఈఓలకు భూసార పరీక్షలపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమిలో లోపాలుంటే దాని ప్రభావం పంటపై పడుతుందన్నారు. భూసార పరీక్షలు చేయడం వల్ల భూమిలో ఎటువంటిపోషక లోపాలున్నాయో తెలుసుకుని, అందుకు సరిపడా ఎరువులు వేసుకోవచ్చన్నారు. భూమిలో తగిన పోషకాలు సమృద్ధిగా ఉంటేనే ఆరోగ్యకరమైన దిగుబడి వస్తుందని చెప్పారు. అనంతరం గుణుపూరు పొలంలో భూసార పరీక్షలకు మట్టిని సేకరించడంపై ప్రయోగాత్మకంగా వివరించారు.

జగనన్నతోనే సుపరిపాలన..

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, తదితరులు

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మండలంలోని కొండకరకాంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడో రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉప సభాపతి కోలగట్ల, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. అలాగే గ్రామంలో నాడు – నేడు పథకంలో భాగంగా పాఠశాల అభివృద్ధి, గ్రామ సచివాలయ నిర్మాణం, రైతుభరోసా, వెల్‌నెస్ కేంద్రాల మంజూరుపై వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేశారని చెప్పారు. వీటితో పాటు ఆసరా, ఈబీసీ నేస్తం, చేదోడులాంటి మరెన్నో పథకాలను అమలు చేసి పేదోడి గుండెల్లో వెలుగులు నింపారన్నారు. పార్టీలకతీతంగా, అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని చెప్పారు. మరోసారి జగన్ నాయకత్వాన్ని బలపరిచి, వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.

టీడీపీ పాలన అవినీతిమయం..

గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరిట టీడీపీ నాయకులు ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేశారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆరోపించారు. పార్టీ అధినేత నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు దోచుకో దాచుకో విధానంలోనే రాష్ట్రాన్ని లూటీ చేశారన్నారు. ఎవరి హయాంలో మేలు జరిగిందో ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, సర్పంచ్ కిలారి రమ్య, ఎంపీటీసీ సభ్యురాలు ఈశ్వరమ్మ, ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఎంఈఓ పీబీవీ రామచంద్రారాజు, పార్టీ నాయకులు కిలారి రాంబాబు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసుడికి పూలంగి సేవ



పూలంగిసేవలో శ్రీనివాసుడు

విజయనగరం టౌన్: నగరంలోని అరుంధతీ నగర్‌లో కొలువైన శ్రీనివాసునికి వేదపండితులు గురువారం పూలంగి సేవ నిర్వహించారు. స్వామివారికి వేకువజాము నుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. వివిధ రకాలైన పుష్పజాతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో భక్తులు కోలాటం ప్రదర్శించారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక హారతులిచ్చారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్..'కు అపూర్వ ఆదరణ

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



నెల్లిమర్ల: రెల్లివలసలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

పూసపాటిరేగ: జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి నియోజకవర్గంలో అపూర్వ ఆదరణ లభిస్తోందని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రెల్లివలస, కుమిలి గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్.. కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బలహీనవర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలన..గత టీడీపీ పాలన మధ్య తేడాను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కల్యాణి, వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, ఎస్. సత్యనారాయణరాజు, మహంతి శ్రీనివాసరావు, గుజ్జు సురేష్‌రెడ్డి, పడాల శ్రీధర్, గాబు సూరప్పన్నరెడ్డి, ఎం. కృష్ణమోహన్, ఇజ్జిరోతు రామునాయుడు, టొంపల సీతారాం, శాంతాటి శ్రీనివాసరావు, దేశెట్టి గణేష్, చాపల సత్తిబాబు, నీలాపు రమణ, గొర్లె వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

అంతా మంచే జరిగింది



నెల్లిమర్ల రూరల్: వల్లూరులో మహిళకు బ్రోచర్ అందజేస్తున్న ఎంపీపీ అంబళ్ల సుధారాణి, తదితరులు

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు అంతా మంచే జరిగిందని ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. మండలంలోని వల్లూరు పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మంచిపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలను సీఎం జగనన్న తూచా తప్పకుండా నెరవేర్చారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, స్థానిక నాయకులు, గృహ సారథులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



భోగాపురం: దల్లిపేటలో మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్‌ను అతికిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భోగాపురం: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సచివాలయ కన్వీనర్ దల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని దల్లిపేట పంచాయతీ పరిధిలో గనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, అములు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దల్లి కాంత, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీతంలో 'జై భీమ్' వేడుకలు



విజయనగరం అర్బన్: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది



విజయనగరం టౌన్: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

విజయనగరం అర్బన్: గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేడ్కర్ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నవ సమాజ స్థాపనకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో ఇబ్బందులు, వివక్షతను ఎదుర్కొంటూనే దేశ విదేశాలలో అత్యున్నత విద్యను అభ్యసించారని కొనియాడారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఆధ్వర్యంలో కళాశాల గ్రంథాలయం విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, గ్రంథాలయ అధికారి డాక్టర్ లెంక సత్యవతి, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజయనగరం: కోట జంక్షన్ నుంచి ప్రారంభమవుతున్న జై భీమ్ సంకల్ప ర్యాలీ

దార్శనికుడు అంబేడ్కర్..

విజయనగరం టౌన్: అంటరానితనం నిర్మూలనకు విశేష కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని శ్రీనివాసా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఆర్‌బీ రామానాయుడు అన్నారు. గాజులరేగ నారాయణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో స్ఫూర్తిప్రదాత డాక్టర్ బాబా సాహెబ్ భీంరావ్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో జైభీమ్ సంకల్ప ర్యాలీ

విజయనగరం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా 'అంబేడ్కర్ అందరివాడు సాధన సమితి' ఆధ్వర్యంలో సంకల్ప ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోట జంక్షన్ వద్ద నుంచి మూడు లాంతర్ల జంక్షన్, మెయిన్ రోడ్డు, గంటస్తంభం, ఎంఆర్ కాలేజీ రోడ్డు జంక్షన్‌ల మీదుగా బాలాజీ జంక్షన్ వరకు ర్యాలీ సాగింది. విజయవాడ స్వరాజ్య మైదానంలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం సుమారు 386 కోట్లతో నిర్మించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు బొంగు భానుమూర్తి, గంట వీర్రాజు, పొట్నూరు చంద్రశేఖర్, మల్లన్న, సంతోష్, షేక్ కరీం, బంగారు దుర్గారావు, కార్పొరేటర్ పొట్నూరు శ్రీనివాసరావు, పాస్టర్ అలజంగి రవికుమార్, తెలుగు రాంబాబు, బొంగ మహేష్, బోని బంగార్రాజు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ ప్రతినిధులు

నెల్లిమర్ల: ఈ నెల 16వ తేదీ నుంచి మూడు రోజుల పాటు తిరుపతి నగరంలో జరగనున్న ఐఎఫ్‌టీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలసూరి పిలుపునిచ్చారు. పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను సంఘ ప్రతినిధులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పలసూరి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. కార్మికులు పెద్ద ఎత్తున సభలకు తరలిరావాలని పిలుపునిచ్చారు.